ఏసీబీకి చిక్కిన శామీర్‌పేట తాసీల్దార్

- 10 లక్షలు లంచం తీసుకుంటూ దొరికిన సత్యనారాయణ
- తాసీల్దార్, డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు
- భూమి రికార్డులు, పాస్‌పుస్తకాల కోసం రూ.30 లక్షలకు బేరం

10 లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన తాసీల్దార్ సత్యనారాయణ, డ్రైవర్ బద్రి

శామీర్‌పేట/రాంనగర్, ఫిబ్రవరి 13: పది లక్షలు లంచం తీసుకుంటూ శామీర్‌పేట తాసీల్దార్ తోడేటి సత్యనారాయణ మంగళవారం ఏసీబీ అధికారులకు చిక్కాడు. అధికారుల వివరాల ప్రకారం.. ఏపీలోని గుంటూరు జిల్లా నిడుబ్రోలు మున్సిపాలిటీకి చెందిన మువ్వ రామశేషగిరిరావు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శామీర్‌పేట మండలం లాల్‌గడి మలక్‌పేట గ్రామంలోని సర్వే నెంబర్ 129 నుంచి 137 వరకు 29 ఎకరాల భూమిని 2006లో కొనుగోలు చేశారు. ఆ భూమికి 2013లో పాస్‌బుక్స్ వచ్చాయి. కానీ, కొత్త పాస్‌బుక్, రికార్డుల నిర్వహణ కోసం ధరణిలో అర్జి పెట్టుకున్న శేషగిరిరావు తాసీల్దార్‌ను ఆశ్రయించారు. రికార్డు విషయమై తాసీల్దార్ సత్యనారాయణతో శేషగిరిరావుకు రూ.30 లక్షలకు బేరం కుదిరింది. తొలుత తాసీల్దార్‌కు నగరంలోని ఓ హోటల్‌లో రూ.10 లక్షలను కొన్ని నెలల క్రితం శేషగిరిరావు ఇచ్చారు. షూరిటీ కోసం రూ.20 లక్షల చెక్కును తాసీల్దార్‌కు అందజేశారు. అయినా పని జరుగకపోవడంతో రైతు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. మంగళవారం తాసీల్దార్ కార్యాలయానికి శేషగిరిరావు రూ.10 లక్షలు తీసుకుని వచ్చారు. సార్.. డబ్బులు తెచ్చాను! అని చెప్పగానే తన డ్రైవర్‌కు ఇవ్వమని తాసీల్దార్ సూచించాడు. డ్రైవర్‌కు నగదు అందగానే డబ్బులు ఇచ్చాడు సార్ అని కన్ఫామ్ చేసుకున్నాడు. ఈ తంతును గమనిస్తూ ఆధారాలు సేకరిస్తున్న ఏసీబీ అధికారులు తాసీల్దార్ సత్యనారాయణతోపాటు డ్రైవర్ బద్రిని అదుపులోకి తీసుకున్నారు. నగదుతోపాటు కార్యాలయంలోని రికార్డులు, కారులో నుంచి రూ.20 లక్షల చెక్కు, రెండు ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. తాసీల్దార్ కార్యాలయంతోపాటు ఆయన ఇంటి వద్ద, స్వగ్రామం కరీంనగర్‌లోని హిందూపురి కాలనీలోని అతడి నివాసం, బంధువుల నివాసాల్లో ఏక కాలంలో దాడులు చేపట్టారు. పలు డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నట్టు సమాచారం. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని పూడూర్ ప్రాథమిక పాఠశాలలో టీచర్‌గా పనిచేస్తున్న తాసీల్దార్ భార్య రేణుకను కూడా విచారించారు. దాడుల్లో ఏసీబీ డీఎస్పీ మాజీద్ అలీఖాన్, ఇన్‌స్పెక్టర్లు మల్లికార్జున్, సురేందర్‌భట్, సిబ్బంది పాల్గొన్నారు.

HDFC BANK

We understand your world

బంగారు ఆభరణాల వేలం ప్రకటన

ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు, సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది ఏమనగా దిగువ పేర్కొన్న ఖాతాలకు సంబంధించి తనఖా పెట్టిన బంగారు ఆభరణాలు వేలం వెయ్యడానికి ప్రతిపాదించబడినది. ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు తాము స్వయంగా సంతకం చేసిన ఋణ ఒప్పంద పత్రంలోని నియమ నిబంధనల ప్రకారం, తాము తీసుకున్న ఋణాలను చెల్లించకపోవడం, ఋణ బకాయిలు చెల్లించవలసిందిగా హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు లిమిటెడ్ (బ్యాంకు) నోటీసులు జారీ చేసినప్పటికీ బకాయి చెల్లింపులో విఫలం చెందడంతో సదరు తాకట్టు పెట్టిన బంగారు నగలు వేలం వేయబడతాయి. దిగువ పేర్కొన్న ఖాతాల్లోని ఋణం మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా ఋణగ్రహీతలకు 7 రోజుల తుది గడువుతో నోటీసు(లు) జారీచేయబడింది. ఒకవేళ సదరు ఋణ మొత్తం చెల్లించడంలో విఫలమైన పక్షంలో తనఖా పెట్టిన మొత్తం బంగారాన్ని మరో నోటీసు జారీచేయకుండా వేలం వేసే హక్కు బ్యాంకు కలిగియుంది. బ్యాంకుకు చెల్లించవలసిన ఋణ మొత్తం చెల్లించడంలో ఋణగ్రస్తులు నిర్లక్ష్యం వహించడంతో, ఋణ ఒప్పంద నియమాల ప్రకారం బ్యాంకుకున్న హక్కులను అమలు చేస్తూ, తాకట్టు పెట్టిన బంగారం మొత్తాన్ని వేలం వేయడం ద్వారా అమ్మకాలు చేపట్టి రుణగ్రహీతలు బ్యాంకుకు చెల్లించవలసిన ఋణం మొత్తాన్ని రాబట్టుకోవాలని నిర్ణయించింది.

దిగువ తెలిపిన షెడ్యూల్ ప్రకారం దిగువ తెలిపిన శాఖల వద్ద వేలం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో దిగువ తెలిపిన తేదీన తనఖా పెట్టిన సెక్యూరిటీ వేలం నిర్వహించకపోయినా లేదా పూర్తి కాకపోయినా, ఏదేని తదుపరి తేదీన సదరు వేలం నిర్వహించుటకు లేదా కొనసాగించుటకు బ్యాంకు హక్కు కలిగి ఉంటుంది.

క్ర సం.	లోన్/రిఫరెన్స్ నం.	రుణగ్రహీత పేరు	రుణం తేది	ఋణం (రూ.)	వేలం జరుగు ప్రదేశం	వేలం జరుగు తేదీ & సమయం
1	74363474	గులాం ముజ్తాబా	13-07-23	256000	0021-లక్డీకాపూల్-హైదరాబాద్	21-02-2024 3.30 PM
2	74365517	గులాం ముజ్తాబా	13-07-23	199000	0021-లక్డీకాపూల్-హైదరాబాద్	21-02-2024 3.30 PM
3	73569653	ఉమాకిరణ్ తాటికొండ	14-06-22	55100	0021-లక్డీకాపూల్-హైదరాబాద్	21-02-2024 3.30 PM
4	73994205	గోపాల్‌శెట్టి అవినాష్	14-02-23	250000	0045-చందానగర్-హైదరాబాద్	21-02-2024 3.30 PM
5	74027906	సంజయ్ వెంకట్రావు మనే	01-03-23	38000	0045-చందానగర్-హైదరాబాద్	21-02-2024 3.30 PM
6	74041162	అశోక్ కుమార్ బి	07-03-23	432000	0081-హిమాయత్‌నగర్-హైదరాబాద్	21-02-2024 3.30 PM
7	73117716	భూసాని దివ్య	08-07-21	330000	0081-హిమాయత్‌నగర్-హైదరాబాద్	21-02-2024 3.30 PM
8	73364781	షేక్ ఇషాక్	28-12-21	60300	0218-దిల్‌సుఖ్‌నగర్-హైదరాబాద్	22-02-2024 3.30 PM
9	73412304	ఆలకుంట కర్ణాకర్	09-02-22	114000	0365-మెహదీపట్నం-హైదరాబాద్	21-02-2024 3.30 PM
10	73826274	స్వాతి పి	22-11-22	122000	0375-హన్మకొండ	21-02-2024 3.30 PM
11	72409567	వసంత్ కుమార్ పుస్తే	05-02-20	2049583	0377-వెస్ట్‌మారేడ్ పల్లి-హైదరాబాద్	26-02-2024 3.30 PM
12	72162074	పశులాది నర్సింగ్ రావు	14-08-19	478469	0377-వెస్ట్‌మారేడ్ పల్లి-హైదరాబాద్	26-02-2024 3.30 PM
13	74365679	మోర్ల యల్లరయ్య	13-07-23	78000	0545-హైటెక్ సిటీ-హైదరాబాద్	21-02-2024 3.30 PM
14	74279397	మోర్ల యల్లరయ్య	12-06-23	40900	0545-హైటెక్ సిటీ-హైదరాబాద్	21-02-2024 3.30 PM
15	72198804	రాఘవేంద్ర సత్యనారాయణ గూడూరు	09-09-19	65287	0642-S R నగర్-హైదరాబాద్	22-02-2024 3.30 PM
16	73675889	జరుపుల అనిల్ కుమార్	25-08-22	22000	0642-S R నగర్-హైదరాబాద్	22-02-2024 3.30 PM
17	74134746	ఉప్పులూరి సుబ్బారావు	21-04-23	568000	0700-బాలానగర్-హైదరాబాద్	22-02-2024 3.30 PM
18	73352049	శ్రీధర్ వి	18-12-21	75000	0700-బాలానగర్-హైదరాబాద్	22-02-2024 3.30 PM
19	73889256	రవీంద్రన్ రాహుల్	23-12-22	115000	0811-రామచంద్రాపురం -హైదరాబాద్	21-02-2024 3.30 PM
20	73382352	రవీంద్రన్ రాహుల్	13-01-22	73800	0811-రామచంద్రాపురం -హైదరాబాద్	21-02-2024 3.30 PM
21	73963072	చాకలి మధు కుమార్	31-01-23	44000	0811-రామచంద్రాపురం -హైదరాబాద్	21-02-2024 3.30 PM
22	74023357	షేక్ జునీద్	27-02-23	221000	1021-మియాపూర్-హైదరాబాద్	21-02-2024 3.30 PM
23	73274282	కొండా వెంకటరమణ రెడ్డి	13-10-21	43000	1021-మియాపూర్-హైదరాబాద్	21-02-2024 3.30 PM
24	73349280	పద్మ శ్రీను	16-12-21	100100	1022-మల్కాజ్‌గిరి-హైదరాబాద్	22-02-2024 3.30 PM
25	72260254	ఎస్ నవీన్ ఇమ్మాన్యుయేల్	22-10-19	55121	1022-మల్కాజ్‌గిరి-హైదరాబాద్	22-02-2024 3.30 PM
26	73405437	నేనావత్ చంద్ర నాయక్	03-02-22	73416	1042-ఉప్పల్-హైదరాబాద్	26-02-2024 3.30 PM
27	73435942	నేనావత్ చంద్ర నాయక్	03-03-22	67486	1042-ఉప్పల్-హైదరాబాద్	26-02-2024 3.30 PM
28	73858805	చపల రవి	08-12-22	62000	1042-ఉప్పల్-హైదరాబాద్	26-02-2024 3.30 PM
29	74463114	పొటోళ్ల శ్రీధర్	17-08-23	315000	1554-శ్రీనగర్ కాలనీ-హైదరాబాద్	23-02-2024 3.30 PM
30	74462776	పొటోళ్ల శ్రీధర్	17-08-23	247000	1554-శ్రీనగర్ కాలనీ-హైదరాబాద్	23-02-2024 3.30 PM
31	74154386	ప్రభాన్సు మన్న	29-04-23	109000	1554-శ్రీనగర్ కాలనీ-హైదరాబాద్	23-02-2024 3.30 PM
32	73310889	బజ్జూరి సురేష్	15-11-21	63000	1554-శ్రీనగర్ కాలనీ-హైదరాబాద్	23-02-2024 3.30 PM
33	74311968	మహమ్మద్ వాజీహుద్దీన్	23-06-23	512000	1625-సంతోష్ నగర్-హైదరాబాద్	21-02-2024 3.30 PM
34	74315363	మహమ్మద్ వాజీహుద్దీన్	26-06-23	399800	1625-సంతోష్ నగర్-హైదరాబాద్	21-02-2024 3.30 PM
35	72385519	నారాయణ అల్లెం	20-01-20	524351	1628-విద్యానగర్-హైదరాబాద్	26-02-2024 3.30 PM
36	73155161	రంగబాబు ఇంటి శ్రీనివాస్	30-07-21	487000	1629-షేక్‌పేట్-హైదరాబాద్	21-02-2024 3.30 PM
37	73310497	సుంకం వేణు	15-11-21	103000	1630-జగిత్యాల	21-02-2024 3.30 PM
38	73781504	మడికంటి రాజేశ్వర్	31-10-22	82800	1638-తాండూరు	21-02-2024 3.30 PM
39	73566096	పెంటమ్ భాస్కర్	13-06-22	68000	1639-వివేకానంద నగర్-హైదరాబాద్	22-02-2024 3.30 PM
40	72912769	నక్కా నాగరాజు	08-02-21	142000	1982-సిరిసిల్ల	22-02-2024 3.30 PM
41	73845868	మంద సమరసింహ రెడ్డి	03-12-22	233000	2007-కామరెడ్డి	21-02-2024 3.30 PM
42	73461380	గంగాల ఫణీంద్ర యాదవ్	24-03-22	180000	2019-కొండాపూర్-హైదరాబాద్	26-02-2024 3.30 PM
43	73947429	కె తులసి (నామినీ - కె మంజుల)	21-01-23	32000	2073-శేరిలింగంపల్లి-హైదరాబాద్	26-02-2024 3.30 PM
44	73707043	నరేష్ సుంకే	13-09-22	234000	2084-రామగుండం	22-02-2024 3.30 PM
45	73497112	హరి నాగేందర్	26-04-22	118000	2084-రామగుండం	22-02-2024 3.30 PM
46	73365652	అకాండ్ లక్ష్మణ్	29-12-21	96000	2276-బైంసా	22-02-2024 3.30 PM
47	74204922	సతీష్ కుమార్ లోయా	18-05-23	835000	2479-పద్మారావు నగర్-హైదరాబాద్	22-02-2024 3.30 PM
48	73118322	శ్రీహర్ష ఎస్ మిడతల	08-07-21	333000	2604-యూసుఫ్‌గూడ-హైదరాబాద్	22-02-2024 3.30 PM
49	74477525	కోట్ల సురేష్ రెడ్డి	23-08-23	412000	3328-నారాయణపేట	23-02-2024 3.30 PM
50	73443085	ఆస్మా బేగం	08-03-22	218000	3611-మణికొండ-హైదరాబాద్	23-02-2024 3.30 PM
51	73486494	ఆస్మా బేగం	18-04-22	91500	3611-మణికొండ-హైదరాబాద్	23-02-2024 3.30 PM
52	74476963	మేడికొండ ల్యూక్	22-08-23	81500	3860-బంజారా హిల్స్, రోడ్ నెం 14-హైదరాబాద్	21-02-2024 3.30 PM
53	74397066	నిహార్ రంజన్ స్వైన్	24-07-23	53100	3949-నిజాంపేట-హైదరాబాద్	26-02-2024 3.30 PM
54	73265397	జి కిరణ్ చౌదరి	07-10-21	714000	3995-KPHB కాలనీ కూకట్‌పల్లి-హైదరాబాద్	23-02-2024 3.30 PM
55	74247894	శ్రీధర్ కుమార్ అకుల (నామినీ - లక్ష్మి)	02-06-23	199000	3995-KPHB కాలనీ కూకట్‌పల్లి-హైదరాబాద్	23-02-2024 3.30 PM
56	74293070	ఎస్ హరీష్‌కుమార్ రెడ్డి	16-06-23	98000	3995-KPHB కాలనీ కూకట్‌పల్లి-హైదరాబాద్	23-02-2024 3.30 PM
57	74269861	గగ్గెనపల్లి విద్యాసాగర్ రెడ్డి	08-06-23	50000	4154-నాగోల్ రోడ్ LB నగర్-హైదరాబాద్	23-02-2024 3.30 PM
58	73235049	తొట్ల జానయ్య	17-09-21	30000	4154-నాగోల్ రోడ్ LB నగర్-హైదరాబాద్	23-02-2024 3.30 PM
59	73938600	పలగాని వెంకట బ్రహ్మారెడ్డి	18-01-23	58000	4216-హైటెక్ సిటీ 2-హైదరాబాద్	23-02-2024 3.30 PM
60	74097932	ఉస్మాన్ మౌజన్ మహ్మద్	04-04-23	284600	4262-రామంతపూర్-హైదరాబాద్	21-02-2024 3.30 PM
61	74097753	ఉస్మాన్ మౌజన్ మహ్మద్	04-04-23	190000	4262-రామంతపూర్-హైదరాబాద్	21-02-2024 3.30 PM
62	73846323	ఎస్ ప్రవీణ్ కుమార్	03-12-22	100500	4262-రామంతపూర్-హైదరాబాద్	21-02-2024 3.30 PM
63	73259695	చంద్ర నేనావత్ నాయక్	01-10-21	91000	4262-రామంతపూర్-హైదరాబాద్	21-02-2024 3.30 PM
64	73807835	ఉస్మాన్ మౌజన్ మహ్మద్	14-11-22	45000	4262-రామంతపూర్-హైదరాబాద్	21-02-2024 3.30 PM
65	73746521	జిసాయ్ అనిల్	07-10-22	19600	4262-రామంతపూర్-హైదరాబాద్	21-02-2024 3.30 PM
66	73514391	ముసునూరి నీలిమా దేవి	07-05-22	110000	4277-మాదాపూర్ మెయిన్ రోడ్- హైదరాబాద్	22-02-2024 3.30 PM
67	74348320	కేసి రాజు	06-07-23	60000	4277-మాదాపూర్ మెయిన్ రోడ్- హైదరాబాద్	22-02-2024 3.30 PM
68	73321235	కేసి రాజు	23-11-21	33000	4277-మాదాపూర్ మెయిన్ రోడ్- హైదరాబాద్	22-02-2024 3.30 PM
69	73835849	షేక్ హరూన్ రాషెడ్	28-11-22	215000	4299-సన్‌సిటీ-హైదరాబాద్	23-02-2024 3.30 PM
70	73651288	అనిమేష్ కుమార్	10-08-22	128000	4299-సన్‌సిటీ-హైదరాబాద్	23-02-2024 3.30 PM
71	73310032	గిలకపల్లి శ్రీనివాస్	15-11-21	33000	4299-సన్‌సిటీ-హైదరాబాద్	23-02-2024 3.30 PM
72	74448086	కుమ్మరి సురేష్ కుమార్	10-08-23	90000	4343-కొంపల్లి-హైదరాబాద్	23-02-2024 3.30 PM
73	74442946	టంకాల జమున	09-08-23	71000	4343-కొంపల్లి-హైదరాబాద్	23-02-2024 3.30 PM
74	73820717	గయిధాని దీపక్	19-11-22	65000	6328-ఆదిలాబాద్ -దస్నాపూర్ ప్రధాన రహదారి	23-02-2024 3.30 PM
75	73686772	నాగేశం పొడేటి	01-09-22	80000	9018-నకిరేకల్	21-02-2024 3.30 PM
76	74459227	షేక్ పెడా సలీంబాబు	16-08-23	32000	9383-నానక్‌రామ్ గూడ-హైదరాబాద్	26-02-2024 3.30 PM
77	73690423	దొడ్డన్న మల్లేష్	03-09-22	110500	9383-నానక్‌రామ్ గూడ-హైదరాబాద్-ప్లైమ్	26-02-2024 3.30 PM
78	74390779	పొలమరశెట్టి అనిల్ కుమార్	21-07-23	80000	9587-కావూరి హిల్స్ రోడ్‌మాదాపూర్- -హైదరాబాద్	26-02-2024 3.30 PM
79	74039191	వీరేన్ ముగ్గల్లా డేనియల్	08-03-23	111000	9663-యాప్రాల్ - హైదరాబాద్	23-02-2024 3.30 PM

ఈ వేలం "ఎక్కడ ఉన్నది అక్కడే" మరియు "ఉన్నది ఉన్నట్లు" ప్రాతిపదికన నిర్వహించబడుతుంది మరియు సదరు బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారేట్ విలువ, బరువు లేదా మదింపుకు సంబంధించి ఎటువంటి ప్రాతినిధ్యాలు లేదా వారెంటీలు ఎట్టి పరిస్థితుల్లో బ్యాంకు ఇవ్వదు మరియు ఇవ్వబోదు. తాము ఇవ్వజూపిన విలువ మొత్తాన్ని బిడ్లు రూపంలో దాఖలు చేయడానికి ముందు సదరు బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారేట్ విలువ, బరువు లేదా మదింపు గురించి తమకు తాము ధృవీకరించుకోండం, పరిశీలించుకోడం మరియు సంతృప్తి చెందడం మొదలగు అంశాలు కొనుగోలుదారుల యొక్క ఏకైక మరియు సంపూర్ణ బాధ్యత. వేలం నిర్వహించడానికి నిర్దేశించిన సమయానికి 45 నిమిషాల ముందు వేలందారులు తమ సొంత ఖర్చు మరియు వ్యయంతో, వేలం జరిగే చిరునామాలో నిపుణుల సలహాతో కానీ లేకుండా కానీ బంగారు ఆభరణాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవచ్చు. బ్యాంకు సముచితం అని భావించి నిర్ధారించిన కనీస రిజర్వు ధరకు లోబడి వేలం నిర్వహించబడుతుంది. బ్యాంక్ తన అభిప్రాయానుసారం విధించటానికి సబబుగా భావించే అదనపు నిబంధనలు మరియు షరతులకు లోబడి సదరు వేలానికి సంబంధించిన వేలం ప్రక్రియ మరియు అమ్మకం (ఒకవేళ ఉంటే) నిర్వహించబడుతుంది. ఒకవేళ పైన పేర్కొన్న రుణగ్రహీత(లు), ఋణ ఒప్పందం ప్రకారం బ్యాంకుకు చెల్లించాల్సిన తన వ్యక్తిగత ఋణ ఖాతా లోని ఋణం మొత్తాన్ని వేలానికి ముందు చెల్లిస్తే, తదుపరి నోటీసు లేకుండా, సదరు ఋణానికి సంబంధించి తనఖా పెట్టిన ఆభరణాలు వేలం నుండి ఉపసంహరించబడతాయి. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా మరియు ఎటువంటి కారణం చూపకుండా వేలాన్ని వాయిదా వేయడం లేదా రద్దు చేయడం మరియు ఎటువంటి కారణం చూపకుండా ఏదైనా ఒక బిడ్డును కానీ లేదా అన్ని బిడ్లను కానీ రద్దు చేయడం లేదా తిరస్కరించడం వంటి సంపూర్ణ విచక్షణాధికారాలు బ్యాంకు అధీకృత అధికారి కలిగియున్నారని తెలియచేయడమైనది.

ప్రదేశం: హైదరాబాద్,
తేది: 14-02-2024

అధీకృత అధికారి
HDFC బ్యాంకు లిమిటెడ్

ఉమ్మడి రాజధాని ఉండాల్సిందే..

- హైదరాబాద్‌ను మరికొంత కాలం రాజధానిగా కొనసాగించాలి
- వైసీపీ నేత వైవీ సుబ్బారెడ్డి కొత్త ప్రతిపాదన
- వైసీపీ, ఏపీ నేతల్లోనే భిన్నాభిప్రాయాలు
- ఉమ్మడి రాజధాని అవసరం లేదు: వైసీపీ నేత కృష్ణమూర్తి
- సుబ్బారెడ్డి వ్యాఖ్యలు హాస్యాస్పదం: వేముల

హైదరాబాద్, ఫిబ్రవరి 13 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ నగరాన్ని మరికొంత కాలం ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలని ఏపీలోని అధికార వైసీపీ నేత వైవీ సుబ్బారెడ్డి అన్నారు. ఏపీకి ఇప్పటికీ శాశ్వత రాజధాని లేనందున హైదరాబాద్‌ను మరికొంత కాలం ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్ర విభజన జరిగి జూన్ 2వ తేదీతో పదేండ్లు పూర్తవుతుంది. విభజన చట్టం ప్రకారం పదేండ్ల వరకు హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలి. ఈ సమయంలో వైబీ సుబ్బారెడ్డి చేసిన వ్యాఖ్యలు సంచలనంగా, వివాదాస్పదంగా మారాయి. రాజ్యసభ ఎన్నికలకు వైసీపీ తరపున నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. 'ఏపీలో ప్రస్తుతం రాజధాని నిర్మించే పరిస్థితి లేదు. హైదరాబాద్‌ను మరికొంత కాలం ఉమ్మడి రాజధానిగా ఉంచాలి. ఎన్నికల తర్వాత సీఎం జగన్, పార్టీ నాయకత్వం దీనిపై చర్చించి నిర్ణయం తీసుకుంటుంది. రాజధాని కట్టే అవకాశం ఉన్నా ఐదేండ్లు తాత్కాలిక రాజధాని పేరుతో టీడీపీ కాలయాపన చేసింది. విభజన హామీలపై రాజ్యసభలో ఒత్తిడి తెస్తాం. హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతాం. ఈ విషయాన్ని రాజ్యసభలో ప్రస్తావిస్తాం. రాజధాని నిర్మించే ఆర్థిక వనరులు లేక విశాఖను రాజధానిగా ఏర్పాటుచేస్తే న్యాయపరమైన చిక్కులు ఎదురయ్యాయి. విశాఖ రాజధాని కార్యసాధన పూర్తయ్యేవరకు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ఉండాలనేది మా ఆలోచన' అని పేర్కొన్నారు.

రాజకీయ ఎత్తుగడే!

వైవీ సుబ్బారెడ్డి వ్యాఖ్యలపై ఏపీ, తెలంగాణలోని అధికార, ప్రతిపక్ష నేతలు భిన్నంగా స్పందిస్తున్నారు. సుబ్బారెడ్డి వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమని, వైసీపీ పార్టీ అభిప్రాయం కాదని ఏపీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. అయితే, ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్‌ను ఇంకొన్నేండ్లు కొనసాగించాలన్న ప్రతిపాదన మంచిదేనని అభిప్రాయపడ్డారు. అదే పార్టీకి చెందిన ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి మాత్రం ఈ ప్రతిపాదనను వ్యతిరేకించారు. ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్‌ను కొనసాగించడం సరికాదని తెలిపారు. ఐదేండ్లు కండ్లు మూసుకుని ఇప్పుడు హైదరాబాద్ ఉమ్మడి రాజధాని గడువు పెంచాలనడం ప్రజలను మోసం చేయడమేనని టీడీపీ నేత పత్తిపాటి పుల్లారావు విమర్శించారు. అమరావతిని నాశనం చేసినందుకు ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సుబ్బారెడ్డి ప్రతిపాదన సరికాదని తెలంగాణ బీజేపీ నేత, మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి అన్నారు. ఇప్పటికే ఎవరి పరిపాలన వారు సాగిస్తున్నారని గుర్తుచేశారు. హైదరాబాద్ జోలికి వస్తే ఊరుకోబోమని తెలంగాణ బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ హెచ్చరించారు. ఏపీలో త్వరలో జరుగనున్న అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల కోసమే వైసీపీ ఈ ప్రతిపాదన ముందుకు తెచ్చిందని తెలంగాణ కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ అన్నారు. వైసీపీ సెంటిమెంట్ రాజకీయాలు తెరమీదకి తెస్తున్నదని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో జగన్, కేసీఆర్ లబ్ధి కోసమే సెంటిమెంట్ రాజేస్తున్నారని ఆరోపించారు. పదేండ్లలో ఏపీలో రాజధాని ఏర్పాటు చేసుకోవడంలో అక్కడి రెండు ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు.

తిరుపతిని రాజధాని చేయాలి

ఏపీలో ఇప్పటికే మూడు రాజధానుల చుట్టూ రాజకీయం తిరుగుతుండగా, ఆ రాష్ట్ర కాంగ్రెస్ ఇప్పుడు తిరుపతిని రాజధాని చేయాలని ప్రతిపాదన తెరపైకి తెచ్చింది. 1953 లోనే తిరుపతి ఏపీ రాజధాని కావాల్సి ఉన్నదని ఆ పార్టీ నేత, కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ అన్నారు. బ్రహ్మంగారి కాలజ్ఞానం తిరుపతిని రాజధాని చేస్తుందన్న నమ్మకం ఉన్నదని తెలిపారు. రాజధాని అయ్యేందుకు తిరుపతికి అన్ని అర్హతలున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన చట్టంలోని అన్ని సమస్యలను పరిష్కరించేదాకా హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలని రాయలసీమ రాయలసీమ మేధావుల ఫోరం కన్వీనర్ పురుషోత్తంరెడ్డి డిమాండ్ చేశారు.

వైసీపీ నేతల వాదన హాస్యాస్పదం: వేముల

హైదరాబాద్‌ను మరికొంతకాలం ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలన్న వైవీ సుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి వాదనను బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి తిరస్కరించారు. వైసీపీ నేతల డిమాండ్ హాస్యాస్పదంగా ఉన్నదని కొట్టిపారేశారు. సుబ్బారెడ్డి వ్యాఖ్యలు విభజన చట్టానికే విరుద్ధమని అన్నారు. కేసీఆర్ సీఎంగా ఉన్నన్ని రోజులు ఆ నాయకుల నుంచి ఈ మాటలు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ఇప్పుడు మాట్లాడుతున్నారంటే అందుకు తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వ ఉదాసీన వైఖరే కారణమని విమర్శించారు. తెలంగాణకు అన్యాయం జరిగితే బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ చూస్తూ ఊర్కోరని స్పష్టం చేశారు. రెండు తెలుగు రాష్ట్రాలు బాగుండాలి అనే తాము కోరుకుంటున్నామని, ఏపీ రాష్ట్రాన్ని మంచిగా పాలించుకుంటూ అభివృద్ధి చెందండి.. కానీ మీ రాజకీయాల కోసం తెలంగాణ జోలికి రావొద్దు అని సూచించారు.

ఆర్టీసీ జేడీగా అపూర్వరావు బాధ్యతలు

హైదరాబాద్, ఫిబ్రవరి 13 (నమస్తే తెలంగాణ): టీఎస్ఆర్టీసీ నూతన జాయింట్ డైరెక్టర్‌గా కే అపూర్వరావు బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ బస్‌భవన్‌లోని తన చాంబర్‌లో ఆమె మంగళవారం బాధ్యతలు చేపట్టారు. సీఐడీ ఎస్పీగా విధులు నిర్వర్తిస్తున్న ఆమెను ఆర్టీసీ జేడీగా ప్రభుత్వం సోమవారం నియమించింది. హైదరాబాద్‌కు చెందిన ఆమె.. 2014 ఐపీఎస్ బ్యాచ్ అధికారిణి. వనపర్తి, గద్వాల, నల్లగొండ జిల్లాలకు గతంలో ఎస్పీగా పనిచేశారు. టీఎస్ఆర్టీసీకి జాయింట్ డైరెక్టర్‌గా ఒక మహిళా ఐపీఎస్ నియమితులవడం ఇదే తొలిసారి. బాధ్యతలు స్వీకరించిన అపూర్వరావుకు సంస్థ ఎండీ వీసీ సజ్జనార్, ఉన్నతాధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

భారత ప్రభుత్వము, కమ్యూనికేషన్స్ మంత్రిత్వశాఖ

ప్రధాన కంట్రోలర్ ఆఫ్ కమ్యూనికేషన్ అకౌంట్స్ కార్యాలయం

తెలంగాణ సర్కిల్, కవాడిగూడ, టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ కాంపౌండ్, భోలాక్‌పూర్ హైదరాబాద్-500080

పత్రికా ప్రకటన

**టెలికాంశాఖ, తెలంగాణ సర్కిల్ వారి '4వ త్ర